రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



# ఓటర్ల జాబితా ముసాయిదా తయారీకి పార్టీల ప్రతినిధులు సహకరించాలి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :**
ఓటర్ల ముసాయిదా జాబితా తయారికై రాజకీయ పార్టీల ప్రతినిధు లు తమ సహకారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ కోరారు.బుధవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్‌తో కలిసి వివిధ రాజకీయా పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)ఓటర్ల ముసాయిదా జాబితాపై సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... గ్రామ పంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలిపాలన్నారు.గ్రామపంచాయతీ ఓటర్ల ముసాయి దా జాబితాను ఈ నెల 13వ తేదిన ప్రచురించడం జరిగిందని,ఓటర్ ముసాయిదా జాబితాపై అభ్యంత రాలు ఉంటే ఈనెల 21వ తేది వరకు స్వీకరిం చడం జరుగుతుందని తెలిపారు.ముసాయిదా ఓటర్ జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ,అదేవిధంగా ఏమైనా మార్పులు,చేర్పులు ఉంటే జిల్లా స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులు తగు సూచ నలు ఇవ్వాలని ఆయన కోరారు.గురువారం జరిగే మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో తమ అభ్యంతరా లు,సూచనలు అందజేయ వచ్చని ఆయన తెలిపారు.ఈ నెల 26న అభ్యంతరాలు,సూచనలను పరిగణలోనికి తీసుకొని 28న చివరి ఓటర్ జాబితాను ప్రచురించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రామాలలో నివసించని వారి పేర్లు,వివాహం చేసుకొని వెళ్లిన వారి పేర్లు చనిపోయన వారి పేర్లను తొలగించాలని పార్టీల ప్రతిని దులు కోరారు.అందుకు అదనపు కలెక్టర్ జిల్లాలోని గ్రామపంచాయతీలలో ఇంటింటి సర్వే నిర్వహిస్తు న్నామని,మీరు సూచించిన అంశాలను పరిగణలోకి తీసుకొని చివరి ఓటర్ జాబితా తయారు చేయడం జరు గుతుందని తెలిపారు.ఈ సమావేశం ఇన్‌చార్జ్ డిపిఓ సంధ్యారాణి, వివిధ రాజకీయ ప్రతినిధు లు,మహిపాల్,ప్రసాద్,రాజేందర్ రెడ్డి, మల్లేశం,రాజేందర్‌లు,పాల్గొన్నారు.

# 27న జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :**
జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు -2025లో భాగంగా జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు ఈనెల 27న ఉదయం 10 గంటల నుంచి హరిత రిసార్ట్స్ అనంతగిరిలో నిర్వహించబడుచున్నదని జిల్లా యువజన ,క్రీడల శాఖ అధికారి హనుమంత రావు పేర్కొన్నారు.కావున ఉత్సాహవంతులైన యువతి యువకులు 15 సంత్సరాల నుండి 29 సంవత్సరాల వరకు గలవారు ఈ క్రింది అంశాలల పాల్గొన వచ్చని తెలిపారు.జానపద బృందం నృత్యం,గీతం ,జానపద సోలో వ్యక్తి -నృతం గీతం,కథ రచన ,పెయింటింగన,డిక్లమేషన్/ఎల్యుకేషన్,కవిత్వం,హస్తకళ,వస్త్రకళ ,వ్యవసాయ ఉత్పత్తులు ఈ అంశాల్లో పాల్గొనదలచిన వారు వారి పేర్లను యువజన ,క్రీడల శాఖ అధికారి కార్యాలయం వాట్సాప్ నెంబర్ 9676638201కు తెలిపాలన్నారు.

# ఓటర్ల ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలపాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :**
గ్రామ పంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలుపాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలోని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితాను ఈ నెల 13వ తేదిన ప్రచురించడం జరిగిందని, ఓటర్ ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21వ తేది వరకు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ముసాయిదా ఓటర్ జాబితాపై ఏమైనా అభ్యంతరాలు, అదేవిధంగా మార్పులు ఏమైన ఉంటే తెలుపుటకు ఈ రోజు జిల్లా స్థాయిలో వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ నెల 19వ తేది గురువారం మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశంలో తమ అభ్యంతరాలను అందజేయవచ్చని అన్నారు. ఈ నెల 26న అభ్యంతరాలు డిస్పోజ్ చేయడం, ఈ నెల 28న ఫైనల్ ఓటర్ జాబితాను ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో నివసించని వారి పేర్లు, వివాహం చేసుకుని వెళ్లిన వారి పేర్లు, చనిపోయిన వారి పేర్లను తొలగించాలని, ఒకే కుటుంబంలో ఉండే వారి పేర్లను ఒకే వారులో ఉండేలా జాబితా తయారు చేయాలని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరడం జరిగినది. అందుకు అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని గ్రామ పంచాయతీలలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని,మీరు సూచించిన అంశాలను పరిగణలోకి తీసుకుని ఫైనల్ ఓటర్ జాబితా తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రజా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేస్ మోహన్, భారతీయ జనతా పార్టీ నుండి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, జిల్లా నాయకులు ప్రతాప్, రమణరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జగదీష్, సిపిఎం నాయకులు యాదయ్య, బి.సామేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్రిక్తంగా మారిన భూ సమస్య

**- భూమి తమదే అంటూ ఓ వర్గం**
**- కబ్జాలోకి వచ్చారంటూ మరో వర్గం..**
**-డిఎస్పీ కార్యాలయం వరకు చేరిన పంచాయితీ**



వివాదాస్పద స్థలం.

**తాండూరు, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:**
వికారాబాద్ జిల్లా తాండూరులో ఓ వివాదస్పద భూమి తమదే అంటూ ఓ వర్గం.. కాదు కబ్జాలోకి వచ్చారంటూ మరో వర్గం .. రెండు వర్గాల మధ్య భూ సమస్య ఉద్రిక్తతకు దారితీసింది. భూ పంచాయితీ డిఎస్పీ కార్యాలయం వరకు చేరుకుంది. ఇందుకు సంబందించి ఇరు వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ రోడ్డు మార్గంలోని సర్వే నెంబర్ 51, సర్వే నెంబర్ 5లో రెహమాన్ అనే వ్యక్తి పేరుపై భూమి ఉంది. సర్వే నెంబర్ 51లోని సుమారు 12ఎకరాల 13గుంటల భూమిని అబ్దుల్ రజాక్ అనే వ్యక్తి జీపిఏ హోల్డర్‌గా ఉన్నారు. ఇందులో 13గుంటల భూమి వివాదంగా మారింది. సర్వే నెంబర్ 51లో 13గుంటల భూమి పట్టణానికి చెందిన వ్యాపారి కట్కం వీరేందర్ 2015లో కొనుగోలు చేశారు. సర్వే నెంబర్ 5లో సుమారు 760 గజాల స్థలాన్ని మరో వ్యక్తి కొనుగోలు చేశారు. ఈ రెండు సర్వే నెంబర్‌లు పక్కపక్కనే ఉండటంతో ఇద్దరి మద్య వివాదం ఏర్పడింది. అయితే గత ప్రభుత్వ హయాంలో కట్కం వీరేందర్ పేరుపై ఉన్న భూమిని జీపిఓ హోల్డర్ రజాక్ తన ఆదీనంలోకి తీసుకున్నారు. తాజాగా బుదవారం అభూమిపై సర్వహక్కులు నావే అంటూ కొనుగోలు దారుడు కట్కం వీరేందర్ పోలీసుల సహాకారంతో తన అదీనంలో తీసుకున్నారు. ఈ వ్యవహారం పట్టణంలో ఉద్రిక్తంగా మారింది. ఈ భూ పంచాయితీ డిఎస్పీ కార్యాలయం వద్దకు చేరింది.

## మానవ అక్రమ రవాణా నిర్మూలించడం అందరి బాధ్యత : ఎంపిడివో శైలజారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడివో శైలజ రెడ్డి.

**మహేశ్వరం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త :** మానవ అక్రమ రవాణా నిర్మూలించడం అందరి బాధ్యత అని, మనుషుల అక్రమ రవాణా నిర్మూల నలో ప్రజలు అందరు భాగ్యస్వాములు అయినప్పుడే దీనిని సమూలంగా నివారించవచ్చు అని ఎంపిడివో శైలజ రెడ్డి అన్నారు. ప్రజ్వల స్వచ్చంద సంస్థ హైదరాబాద్ మరియు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ మహేశ్వరం ఆధ్వర్యంలో డిఆర్‌డిఏ సమావేశం మందిరంలో నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమంను ఎపిఎం సత్యనాయణ,ప్రజ్వల కో ఆర్డినేటర్ సురేష్ కుమార్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచంలోనే అతిపెద్ద నేరమని,ప్రతిరోజు ఎంతో మంది అమ్మాయిలు, మహిళలు దీని బారీన పడు తున్నారు. ముఖ్యంగా పేద మధ్యతరగతి వారు, ఉద్యోగం, ప్రేమ పెళ్లి, సినిమా అవకాశాల పేరుతో మోసాలకు గురవుతున్నారని తెలిపారు.ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన పెంచుకుని అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రతి గ్రామాల్లో ఆర్గనైజేషన్ అసిస్టెంట్ తమ పరిధిలోని మహిళలకు,అమ్మాయిలకు అక్రమ రవాణా పై అవగాహన కల్పించాలని, ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇది మానవతా దృక్పతంతో చేయాలని, దీనిని వలన చాలా మంది అమ్మాయిలు రక్షింపబడుతారని తెలిపారు. సెల్‌ఫోన్ వాడుతున్న అమ్మాయిలపైన తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని అన్నారు. అనంతరం ఎపిఎం సత్యనారాయణ మాట్లాడుతూ... మానవ అక్రమ రవాణాపై నిర్వహిస్తున్న ఈ శిక్షణను జిల్లా కలెక్టర్ పిడి, డిఆర్‌డిఎ ఆదేశాల ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. కాబట్టి ఈ సామాజిక సమస్యను నిర్మూలించే ఉద్దేశ్యంతో ఇస్తున్న ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని, గ్రామాలలో అన్ని వర్గాల వారికి అవగాహన కల్పిస్తూ అప్రమతం చేయాలని, సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం చేయాలని అన్నారు. అలాగే మన గ్రామ పరిధిలో ఉండే బలహీన వర్గాల మహిళలు, అమ్మాయిల ప్రవర్తన పైన దృష్టి పెట్టాలన్నారు. ప్రజ్వల స్వచ్చంద సంస్థ కో ఆరినేటర్ మాట్లాడు తూ... అక్రమ రవాణా నిర్మూలన కొరకు ప్రజ్వల సంస్థ గత 28 సంవత్సరాల నుండి లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా పనిచేస్తూ 28,600 మంది అమ్మాయిలను కాపాడి పునరావాసం కల్పించడం జరిగింది. ఈ సంస్థ వ్యవస్థాపకురాలు పద్మశ్రీ అవార్డు గ్రహిత డాక్టర్ సునీత కృష్ణన్ సంబంధిత ఐసిడి ఎస్, డిఆర్‌డిఎ, పోలీస్, జుడిషియల్, ఎడ్యుకేషన్ సంస్థల సహకారంతో పని చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో ఆర్గనైజేషన్ అసిస్టెంట్స్‌లకు శిక్షణ ఇచ్చి వారి ద్వారా గ్రామాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించేలా చేస్తూ ఏవైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులను ఎలా సంప్రదించాలో ఈ శిక్షణలో నేర్చుకోవడం జరుగుతుందన్నారు.గ్రామాల్లో జాగృతి సంఘాలను ఏర్పాటు చేసి, వారి ద్వా రా అక్రమ రవాణా సమాచారాన్ని సంబంధిత అధికారులకు అందించాలని, ప్రతి ఒక్కరూ ఈ విషయాలపట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ శిక్ష ణ కార్యక్రమంలో మండల మహిళా సంఘం అధ్యక్షురాలు కవిత, రాజేశ్వరి, ఏపివో పరిమళ, ప్రజ్వల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధికి టెక్నో పెయింట్స్ డైరెక్టర్స్ విరాళం



సిఎంను కలిసి విరాళం అందజేసిన టెక్నో పెయింట్స్ డైరెక్టర్స్, తదితరులు.

**షాద్‌నగర్‌రూరల్, సెప్టెంబర్ 18, (ప్రభాతవార్త) :** వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి టెక్నో పెయింట్స్ డైరెక్టర్స్ విరాళం అందజేశారు. బుధవారం వరద బాధితులకు సహాయం చేసేందుకు జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన టెక్నో పెయింట్స్ డైరెక్టర్స్ ఆకునూరి శ్రీనివాస్‌రెడ్డి, సీవీఎల్ఎన్ మూర్తి,అనిల్ కొండోత్ ఈ విరాళానికి సంబంధించిన చెక్కును కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తాండ్ర కాశీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎంకు అందజేశారు.సీఎం రేవంత్‌రెడ్డిని కాశ్మీర్‌రెడ్డి పలువురు దాతలు పూల బొకేలతో సన్మానించారు. ఈ సందర్భంగా సీఎం సహాయం చేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలకు మెరుగైన వసతులు అందించేందుకు ప్రభుత్వం కృషి : కలెక్టర్ శశాంక



అండర్ డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

**కొత్తూర్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :**
కొత్తూర్ మండలంలోని డబుల్ బెడ్‌రూం ఇండ్లను పరిశీలనకు వచ్చిన జిల్లా కలెక్టర్ శశాంక్‌కు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్,కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, దేవేందర్‌ముదిరాజ్ స్వాగతం పలికారు.అనంతరం కలెక్టర్ కొత్తూర్ మండలంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను, అండర్ డ్రైనేజ్ పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ.... ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, త్వరలోనే ఈ డబుల్ బెడ్‌రూం ఇండ్లను బాధ్యతగా పూర్తి చేసి, లబ్ధిదారులకు అందించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో, మండల అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, అధికారులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భార్య మృతి ..భర్తకు తీవ్ర గాయాలు

**మేడ్చల్, సెప్టెంబర్ 18. ప్రభాతవార్త ః** రోడ్డు ప్రమాదంలో భర్త కళ్ల ముందే భార్య మృతి చెందిన సంఘటన మేడ్చల్‌లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్‌లో నివాసముంటున్న రత్నం (50), మాధవరావు దంపతులు బుధవారం కూకట్‌పల్లికి వెళ్లడానికి ఇంటి నుండి ఆక్టీవా వాహనంపై బయలుదేరారు. ఈ క్రమంలో వాహనంపై వెళుతున్న వారిని మేడ్చల్ పోలీస్‌స్టేషన్ ముందు 44వ జాతీయ రహదారిపై వెనుక నుండి రెడీమిక్స్ లారీ వేగంగా వచ్చి డీ కొట్టంది. ఈ ప్రమాదంలో భార్య రత్నం అదే లారీ కింద పడి అక్కడికక్కడే మృతి చెందగా భర్త మాధవరావుకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గాయాలైన భర్తను నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం రత్నం మృతదేహన్ని మార్చురీకి తరలించి, ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఈతకు వెళ్లిన ఇద్దరు గల్లంతు

**మేడ్చల్, సెప్టెంబర్ 18. ప్రభాతవార్త ః**
ఈతకు వెళ్లిన ఇద్దరు గల్లంతైన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలంలోని అర్కలగూడ గ్రామంలో గల కోమటికుంట చెరువులో ఈత కొట్టడానికి అదే గ్రామంలో నివాసముంటున్న పశ్చిమబెంగాల్‌కు చెందిన ముగ్గురు వెళ్లారు. కాగా ప్రమావశాత్తు ముగ్గురిలో నెల్సన్ (35), దీపు (29)లు చెవురులో గల్లంతయ్యారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు చెరువు వద్దకు చేరుకుని గల్లంతైన వారి ఆచూకి కోసం గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు.

## ఇద్దరి కొంతుకోసిన దుండగులు

**మేడ్చల్, సెప్టెంబర్ 18. ప్రభాతవార్త ః**
గుర్తు తెలియని దుండగులు ఇద్దరి బిహారీల గొంతుకోసిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మేడ్చల్ మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో బీహార్‌కు చెందిన పవన్ కుమార్, సంతోష్‌లు నివాసముంటూ పని చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారు. కాగా బుధవారం తెల్లవారు జామున గుర్తు తెలియని దుండగులు ఆ ఇద్దరి గొంతును కోసి పరారయ్యారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వారిద్దరికి చికిత్స నిమిత్తం నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అందులో సంతోష్ పరిస్థితి విషమంగా ఉంది. ఈ మేరకు మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఓఆర్ఆర్ ఖాళీ స్థలంలో వాకింగ్ పార్క్ ఏర్పాటుకు వినతి



మున్సిపల్ చైర్‌పర్సన్ పావనికి వినతిపత్ర ం అందజేస్తున్న సీపీఎం నాయకులు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్‌లో ఔటర్‌రింగ్‌రోడ్డు పక్కన ఖాళీ స్థలంలో వాకింగ్ పార్క్ ఏర్పాటు చేయాలని సీపీఎం నాయకులు బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనికి వినతిపత్ర ం అందజేశారు. ఓఆర్ఆర్ హెచ్ఎండిఏ స్థలంలో ప్రజల సౌకర్యార్థం కాలినడక (వాకింగ్) చేసుకోవడానికి పార్కును అభివృద్ధి చేయాలని వారు కోరారు. భవనాలకు, లేఔట్లకు అనుమతుల పేరుతో హెచ్ఎండిఏ నిర్మాణ దారులు, వెంచర్లు అభివృద్ధి చేసే వారి నుంచి కోట్లాది రుపాయలను ఫీజు కింద వసూలు చేస్తుందని స్థానిక నిధులు తీసుకొని ఇక్కడ ఏలాంటి అభివృద్ధి చేయడం లేదని పార్కును అభివృద్ధి చేసేలా మున్సిపల్ పాలకవర్గం తీర్మాణం చేసి హెచ్ఎండిఏకు పంపాలని వారు కోరారు. సీపీఎం జిల్లా నాయకులు చింతల యాదయ్య, మండల కార్యదర్శి ఎన్.సబిత, నాయకులు చంద్రమోహన్, యాదగిరి, ఇనహ్యాత్‌ఖాన్, బాబుచారీలు చైర్‌పర్సన్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు.

# రోగులకు మెరుగైన సేవలను అందించాలి

**-జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్**



**తాండూరు టౌన్ సెప్టెంబరు18,ప్రభాతవార్త :**
రోగులకు మెరుగైనా వైద్య సేవలు అందించాలని తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ సూచించారు.బుధవారం తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని సబ్ కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రి సూపరిండెంట్ డా.రవిశంకర్‌తో కలిసి ఆసుపత్రిలోని అత్యవసర సేవలను,రోగుల వార్డులు,మరుగుదోడ్లు,మందుల గదులు తదితర విభాగాలను పరిశీలించారు.ఆసుపత్రికి వచ్చే రోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సవలపై ఆరా తీశారు.అదేవిధంగా ఆసుపత్రిలో ఉన్న సమసనయలు ,ఖాళీలు ,స్థంభించిన సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు అందుబాటులో ఉండాలని సూచించారు.రోగులకు అందించే వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహించకుండా మెరుగైన వైద్య సేవలు అందించేలా దృష్టి సారించాలన్నారు.అదేవిధంగా జిల్లా ఆసుపత్రి పిపి యూనిట్ విభాగంలో కొనసాగుతున్న తాండూరు నర్సింగ్ కాలేజీని కూడా సబ్ కలెక్టర్ సందర్శించారు.కళాశాల నిర్వహకులతో కలిసి విద్యార్థులకు నిర్వహిస్తున్న తరగతులు ,సమస్యలు,వసతులపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో తాండూరు తహసీల్దార్ తారాసింగ్,ఆసుపత్రి ఆర్ఎంఓ డా.ఆనంద్,గోపాల్ రెడ్డి,సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారి మాణిక్ రావు,వైద్య అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# రెండు నెలల్లో అర్హులకు డబుల్‌బెడ్ రూం ఇండ్లు

**- షాద్‌నగర్‌లో డబుల్‌బెడ్‌రూంలను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే తదితర ప్రజాప్రతినిధులు**



డబుల్ బెడ్‌రూం ఇడ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్, తదితరులు

**షాద్‌నగర్ రూరల్, సెప్టెంబర్ 18,ప్రభాతవార్త :** షాద్‌నగర్ నియోజకవర్గంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను అర్హులకు అందించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారని మరో రెండు నెలల్లో ఈప్రక్రియను పూర్తి చేస్తామని షాద్ణరగ్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు, షాద్‌నగర్ మున్సిపాలిటీలలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను జిల్లా కలెక్టర్ శశాంకతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం గృహ సముదాయాలను స్వయంగా పరిశీలించి స్థానిక ఆర్డీఓ వెంకటమాధవరావు తదితర శాఖల అధికారులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు కొన్ని అసంపూర్తిగా ఉన్నాయని వాటిని వెంటనే పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా ఆయా ఇండ్లలో విద్యుత్, మంచినీరు, ఇతర మౌళిక సదుపాయాల రూపకల్పనకు సంబంధించి వెంటనే పనులు ప్రారంభించాలని కలెక్టర్‌ను కోరారు. అర్హులైన లబ్దిదారులను పార్టీలకు రాజకీయాలకు అతీతంగా ఎంపిక చేసి వారికి అందజేస్తామని భోరసా ఇచ్చారు. అధికారులు ఈ అంశంలో కసరత్తు మొదలు పెట్టాలని అసంపూర్తిగా ఉన్న కొన్ని ఇండ్లలో పనులు చేపట్టాలని సూచించారు. మరో రెండు నెలల ఈప్రక్రియ పూర్తవుతుందని సూచన ప్రాయంగా వెల్లడించారు.

**ఎమ్మెల్యే కృషి అభినందనీయం : కలెక్టర్ శశాంక**
షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి అభినందనీయమని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక అభినందించారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూం ఇడ్ల నిర్మాణ విషయంలో చాలా సందర్భాల్లో తనకు విజ్ఞాపనలు చేయడం జరిగిందని ఈ అంశంలో అర్హులకు ఇండ్లను కేటాయించే విధంగా ఎన్నో సందర్భాల్లో తనతో చర్చించారని తాను కూడా సంబంధిత అధికారులతో చర్చ చేయడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. అసంపూర్తిగా ఉన్న ఇండ్లను వెంటనే పూర్తి చేసి అక్కడ ఏర్పాటు చేయాల్సిన మౌళిక సదుపాయాలను కల్పించి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు త్వరలోనే అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించే విధంగా అధికారులకు వెంటనే చర్యలు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్డీఓ వెంకట మాధవరావుతో పాటు సంబంధిత శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడారు. డబుల్ బెడ్ రూం ఇండ్లను ఎమ్మెల్యేతో కలిసి కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, కమీషనర్ వెంకన్న, ఆర్డీఓ వెంకట మాధవరావు, తహసీల్దార్ పార్థసారధి, కాంగ్రెస్ నాయకులు బాబర్‌ఖాన్, చెన్నయ్య, రఘు, చెంది తిరుపతిరెడ్డి, ఇబ్రహీం, సయ్యద్ ఖదీర్, సీతారాం, సుదర్శన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి బొప్పా మోరియా..ఆదాలడ్డూ ఖాలియా..

**అఫ్జల్‌గంజ్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** భారీ పోలీసు బలగాల మధ్య వినాయక నిమజ్జనం ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా ముగిసింది. గత పదిరోజులపాటు యువజన సంఘాలు, బస్తీ సంఘాలల ఆద్వర్యంలో నెలకొల్పిన వినాయక ప్రతిమలకు భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించిన నిర్వాహకులు వినాయక ప్రతిమలను వాహనాలపై అలకరించుకుని గణపతి బొప్పామోరియా..అగ్లె భరస్తా జల్దీ అంటూ చిన్నారులు, పెద్దల జేజేకారాల మధ్య గణనాథుల విగ్రహాలను సామూహిక నిమజ్జనానికి తరలించారు. పాతనగరంతోపాటు గోషామహల్, నాంపల్లి, కార్వాన్ నియోజకవర్గాలలోని వాడవాడలా నెలకొల్పిన వివిధ రూపాల లంబోధరుని ప్రతిమలను నిర్వాహకులు అండబరంగా నిమజ్జనానికి తరలించారు. భక్తజన సందోహం పలు నినాదాలు చేస్తూ పదిరోజులపాటు పూజలను చేసిన వినాయక విగ్రహాలను వినాయకసాగర్‌వైపు తరలించారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు స్వాగతవేదికలను ఏర్పాట్లుచేసి వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చే వినాయక విగ్రహాలకు స్వాగతం పలికారు. సామూహిక నిమజ్జనోత్సవానికి పాతనగరం వైపునుంచి పెద్దఎత్తున్న వివిధ వాహనాల లో వినాయక ప్రతిమలు తరలివచ్చి వినాయక సాగర్ వైపు తరలివెళ్లాయి. స్వామివివేకనందనగర్ హరిజన అభ్యుదయ సంఘం పురానాపూల్, జుమ్మెరాత్‌బజార్, దూల్‌పేట, చుడీబజార్, చాక్నవాడి, గోషామహల్, బేగం బజార్‌చత్రి, బేగంబజార్, భర్తన్‌బజార్, ఫీల్‌ఖానా, గౌలిగూడ, సిద్దంబర్ బజార్, ఉస్మాన్‌గంజ్, ఉస్మాన్‌షాహి అశోక్‌బజార్ తదితర ప్రాంతాలలో వినాయలను అందంగా అలకరించుకుని నిమజ్జనోత్సవానికి ఊరేగింపులో బయలుదేరి వెళ్లారు. ఈసందర్బంగా గోషామహల్, సుల్తాన్‌బజార్, అబిడ్స్ ఎసిపిలు అదనపు పోలీసు బలగాలతో బందోబస్తును నిర్వహించారు. బడిచౌడి, పుత్లీబౌలి, కందస్వామిలైన్, ఇసామియాబజార్, హన్‌మాన్‌టేకిడి ప్రాంతాల నుంచి వినాయక విగ్రహాలు నిమజ్జనోత్సవానికి ఊరేగింపుగా తరలివెళ్లాయి. ఎంజె మార్కెట్ చౌరాస్తా వద్ద వేసిన స్వాగత వేధికనుంచి నాలుగు ప్రాంతాలనుంచి తరలివచ్చే వినాయ విగ్రహాలకు స్వాగతం పలికారు. జైశ్రీరాం, జై గణేష్‌మహారాజ్‌కి అంటూ నినాదాలతో ఈ ప్రాంతం పూర్తిగా దద్ద రిల్లిపోయింది. రకరకాలైన భాజభంత్రీలతో యువకుల కేరింతలు, నృత్యాలు ఊరేగింపులో అట్టహాసంగాకనిపించాయి. తెల్లవారు జామువరకు కొనసాగింది.

## వేలంపాటలో వినాయక లడ్డూ రూ. 3.90 లక్షలు

**యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిమజ్జనం సందర్బంగా శ్రీ వివేకానందనగర్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని లడ్డు రూ.3,90,116లకు కునావత్ మోహన్ పాడగా, శ్రీ భూనీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డుని రూ.1,80,116లకు తైల గోపాల్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా లడ్డు పాడిన వారిని శాలువలతో సత్కరించారు. అనంతరం మట్టి గణనాధుడిని కాలనీలోని అమ్మవారి దేవాలయంలో భక్తుల మధ్య నిమజ్జనం చేశారు. ఈకార్యక్రమం లో శ్రీ వివేకానందనగర్ సేవా సమితి చైర్మన్ పులిగోళ్ళ శ్రీనువాస్ యాదవ్, వివేకానందనగర్ కాలనీ కాంటెస్టెడ్ అధ్యక్షులు కాయితీ యాదవరెడ్డి సేవా సమితి అధ్యక్షులు గంగుమళ్ళ వరప్రసాద్ పాల్గొన్నారు.

## వేలంపాటలో రూ. 1,17,000 పలికిన లడ్డూ

**యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** గణేష్ నవరాత్రి ఉత్సవాలు సందర్బంగా రామారావునగర్‌లో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద లడ్డు వేలంపాట నిర్వహించారు. రూ.1,17,000లకు స్థానిక సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకటయ్య యాదవ్ లడ్డును కైవసం చేసుకున్నారు. అనంతరం భారీగా స్థానికులు ఊరేగింపుగా గణనాధుడిని నిమజ్జనానికి తరలివెళ్ళారు. ఈకార్యక్రమంలో స్థానిక కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## జెఎన్‌టియు ఉద్యోగి ఆకస్మిక మృతి

**కెపిహెచ్‌బి కాలనీ, ఆగస్ట్ 18, ప్రభాతవార్త :** జెఎన్‌టీయూ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పరాంకుశం నారాయణరావు మంగళవారం తెల్లవారుజామున అశోక్ నగర్‌లోని తన ఇంటిలో గుండెపోటుతో మృతి చెందారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం, జక్కేపల్లి గ్రామంలో 1965 జన్మించిన నారాయణరావు ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. బీఏ, బీఈడీ తెలుగు పండిట్‌ను పూర్తి చేసిన నారాయణరావు పలు పాఠశాలలో తెలుగు టీచర్‌గా పని చేశారు. 1990 నుండి 2006 వరకు అశోక్ నగర్‌లోని ఫాదర్ స్కూల్‌లో తెలుగు పండిట్‌గా పనిచేశారు. 2006 నుండి 2009 ఎల్లంకి కాలేజ్‌లో పనిచేశారు. తాను ఎక్కడ ఉద్యోగం నిర్వర్తించినా పాఠశాలలోని పిల్లలతో పాటు పలువురి మన్ననలను పొందటం ఆయన ప్రత్యేకత. నారాయణరావు తెలిసిన వారితో పాటు బంధువులలో పలువురికి సహాయపడే మనస్తత్వం గలవాడిగా పేరుపొందారు. నారాయణ రావు ఆల్ ఇండియా రేడియోలో ఎన్నో కథనాలు, కవితలతో శ్రోతులను ఆకట్టుకున్నారు. పరాంకుశం నారాయణరావు జెఎన్‌టీయూ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా 15 సంవత్సరాల నుండి విధులను నిర్వర్తిస్తున్నారు. అనతికాలంలోనే నారాయణరావు యూనివర్సిటీలో పలువురి ప్రశంసలను పొందారు. ప్రతి ఒక్కరిని అప్యాయంగా పలకరించే నారాయణరావు మరణవార్త విని జెఎన్‌టీయూ సిబ్బంది దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన మరణ వార్తను పలువురు జీర్ణించుకోలేకపోతున్నారు. అటు స్వగృహమైన జక్కేపల్లి గ్రామం లోనూ, యూనివర్సిటీలో విషాదఛాయలు అలుముకున్నాయి. అధ్యాపకులు, విద్యార్థులు నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నారాయణరావు దహన సంస్కరణ కార్యక్రమాలు శేరిలింగంపల్లి పాపిరెడ్డి కాలనీలో జరుగుతాయని, గురువారం ఉదయం 9 గంటల నుండి అశోక్ నగర్‌లోని తన నివాసం నుంచి ప్రారంభం అవుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

## బగలాముఖి శక్తిపిఠంలో ప్రత్యేక పూజలు

**శివ్వంపేట, సెప్టెంబర్ 18(ప్రభాతవార్త) :** మండల కేంద్రంలోని బగలాముఖి శక్తిపిఠంలో పౌర్ణమి సందర్బంగా శక్తిపిఠంలో భక్తులతో కిటకిటలాడింది. బుధవారం అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి హరిద్రార్చన, మంగళహరతి, మహమంత్ర హవనం, హోమం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పౌర్ణమి పురస్కరించుకుని అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదలు అందజేశారు. హైకోర్టు సీనియర్ నాయ్యవాది శివకుమార్‌గౌడ్ జన్మదిన సందర్బంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, కొడకంచి రవిగౌడ్, సుర్యం గౌడ్, పోచగౌడ్, వంజరి కొండల్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బుధేరలో సిద్దరామేశ్వర జయంతి వేడుకలు

**మునిపల్లి, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బుదేర చౌరస్తాలో ఎల్లలింగ ఆశ్రమంలో షేడక్షరీ శివయోగి సిద్దరామేశ్వర జయంతి వేడుకలను బుధవారం భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. జయంతి వేడుకలను బుదేరాతో పాటు ఖమ్మపల్లి, మునిపల్లి, కంకోల్, అంతారం, మల్లికార్జునపల్లి, పోల్కంపల్లి, సదాశివపేట, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లా మర్పల్లి, మమిన్‌పేట్ తదితర ప్రాంతాలనుంచి భక్తులు పెద్దసంఖ్యలో చేరుకుని జయంతి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. జయంతి వేడుకలు హాజరైన భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రఘునందన్, రమేష్, మల్లేశం, కృష్ణ, అంజన్న పాల్గొన్నారు.

## మనూర్‌లో వినాయకుడి లడ్డూ రూ. 50,555

**మనూర్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో హనుమాన్ ఆలయంలో వినాయక చవితిని పురస్కరించుకుని ప్రతిష్టించుకున్న లంబోదరుడికి భక్తులు 11 రోజులపాటు పూజలు నిర్వహించి మంగళవారం నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తిచేసుకున్నారు. గణేశుడి చేతిలోని లడ్డూలను వేలం వేయగా గ్రామానికి చెందిన అవిటి అశోక్ 50,555 రూపాయలకు దక్కించుకున్నారు. అశోక్‌కు శాలువాతో సన్మానించి లడ్డూను అందచేశారు. యువకులు, మహిళలు కోలాటలు ఆడుతూ పాడుతూ వినాయకుడి శోభాయాత్ర మంజీరా తీరం వరు కొనసాగింది. మంజీరాలో ఏకదంతుడికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నిమజ్జనం చేశారు.

## వినాయకుడిని దర్శించుకున్న సాయికుమార్

**మునిపల్లి, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో కృషి యువజన సంఘం ఆధ్వర్యంలో కొలువుదీరిన వినాయకుడిని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పైతర సాయికుమార్, మాజీ జడ్పీటిసి సభ్యురాలు పైతర మీనాక్షి సాయికుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మునిపల్లి మాజీ సర్పంచ్ రమేష్, మునిపల్లి బిఆర్ఎస్ అధ్యక్షులు నర్సింలు, నాయకులు బుదేరా భాస్కర్, హైదలాపూర్ బక్కన్న, నాగరాజ్ గౌడ్, కృషి యువజన సంఘం సభ్యులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# జీడిమెట్ల డిపో నుంచి గ్రామాలకు బస్సులు నడపాలి

### బస్సులు లేక విద్యార్థుల అవస్తలు
### వెంటనే నడపాలని గ్రామస్థుల వినతి



మాట్లాడుతున్న నాయకులు

**నర్సాపూర్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడపకపోవడంతో విద్యార్థులు అనేక అవస్తలు పడుతున్నారు. ఈ మేరకు నర్సాపూర్ ఆర్టీసీ డిపో నుండి కాకుండా జీడిమెట్ల ఆర్టీసీ డిపో నుండి గ్రామాలకు బస్సులను నడపాలని జిన్నారం మండలం గడ్డపోతారం, కిస్టాయపల్లి, గ్రామాల విద్యార్థులు కోరుతున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 35 సంవత్సరాల నుంచి జీడిమెట్ల డిపో నుండి కిస్టాయపల్లి రూట్లో ఆర్టీసి బస్సులు నడిపే వారని తెలిపారు. అప్పుడు మాకు ఎలాంటి సమస్యలు లేవని తెలిపారు. నర్సాపూర్‌లో ఆర్టీసి బస్ ఏర్పాటు కావడంతో గత సంవత్సరం నుండి ఆ డిపో వారు బస్‌లను నడపడంలేదన్నారు. దీంతో విద్యార్థులకు గ్రామాల ప్రజలకు ఎన్నో ఇబ్బందుల కలుగుతున్నాయని తెలిపారు. జీడిమెట్ల బస్ డిపోకు వెళ్లి పలు మార్లు వినతిచేసినా ఇప్పటివరకు నడపడంలేదని వారు వాపోయారు. అయితే నర్సాపూర్‌లో ఆర్టీసీ బస్ డిపో ఉన్నందున మీ రూట్లో నర్సాపూర్ డిపో నుండి బస్‌లు నడుపుతారని వారినే అడగాలని ఆర్టీసి అధికారులు తెలిపారన్నారు. ఈమేరకు తమకు నర్సాపూర్ ఆర్టీసి డిపో నుండి కాకుండా జీడిమెట్ల డిపో నుండి బస్సులను నడపాలని వారు డిమాండ్ చేశారు. జీడిమెట్ల డిపో నుండి బస్సులను నడిపితే హైదరాబాద్‌లో చదువుకునే విద్యార్థులకు, ఆయా గ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. జీడిమెట్ల డిపో నుండి కిస్టాయపల్లికి నైట్ అవుట్ బస్‌నువేసి అలాగే రోజంతా 6 ట్రిప్పులు ఆర్టీసీ బస్సులను నడపాలని వారు కోరారు. ఈ సందర్బంగా ధర్నా అనంతరం నర్సాపూర్ ఇన్‌చార్జీ డిపో మేనేజర్‌కు ఒక వినతి పత్రం సమర్పించారు. విద్యార్థులకు మద్దతుగా ఆ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మన్నె సత్యం, నాయకులు చిరంజీవి, నవీన్‌లు పైతం నర్సాపూర్ డిపో ఇంచార్జీ డిఎం లక్ష్మణ్‌కు వినతి చేయడం జరిగింది. ఈ కార్యనక్రమంలో విద్యారులు పాల్గొన్నారు.

## బ్యాంక్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

### -మండల ప్రత్యేక అధికారి డిపిఎం మోహన్

**అల్లాదుర్గం, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** బ్యాంకుల రుణాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి డిపిఎం మోహన్ అన్నారు. అల్లాదుర్గంలో బుధవారం మండల సమైఖ్య ఆధ్వర్యంలో 16వ వార్షికోత్సవ మహాసభ సమావేశాన్ని నిర్వహించారు. గత సంవత్సరం జరిగిన ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ ఈ ఏడాది అభివృద్ధికి ప్రణాళిక తయారు చేయడం జరిగిందన్నారు. ఈసారి నిర్వహించే ద్యాంక్ లింకేజి, శ్రీనిధి, ఎంటర్ప్రైజెస్ గురించి వివరించారు. డాక్టర్ అశ్విని మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల గురించి మహిళలకు ప్రతి మంగళవారం ఆసుపత్రులలో పరీక్షలకు నిర్వహిస్తున్నట్లు, మహిళలు ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రశేఖర్, అల్లాదుర్గం ఎస్‌బిఐ బ్యాంక్ మేనేజర్ రమేష్ కుమార్, ఏబీఎన్ నాగరాజు, మండల సమైఖ్యఓబీలు, గ్రామసంఘాల అధ్యక్ష,కార్యదర్శులు, మండల సమైఖ్యసిబ్బంది, సమైఖ్య సిసిలు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**నర్సాపూర్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** పట్టణంలోని ఆవులరాజిరెడ్డి క్యాంపు కార్యాలయంలో బుధవారం నర్సాపూర్ మండలం ఇబ్రాహింబాద్ గ్రామానికి చెందిన దాడిగె శ్రీనివాస్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 49 వేల చెక్కును కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ ఆవుల రాజిరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామాగౌడ్, భీమ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే మహిళలు అభివృద్ధి

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 18,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీతో మహిళల అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మహాలక్ష్మీ పథకం పత్రాలను బుధవారం గ్రామస్తులకు అందించారు. ఈ పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు రూ.2500 రుపాయల చేయూత, రూ.500 గ్యాస్ సిలిండర్‌ను అందించనున్నట్లు గతంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇస్తామని హామి ఇచ్చింది. ఈ మేరకు గ్రామాలకు మహాలక్ష్మీ పథకాల పత్రాలను గ్రామస్తులకు అందించారు.

## రూ. 15 కోట్లతో అమీన్‌పూర్ నుంచి వాణినగర్ రహదారి పనులు

### -మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

**అమీన్‌పూర్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** 15 కోట్ల రూపాయలతో అమీన్‌పూర్ నుండి వాణి నగర్ వరకు నూతన రహదారి విస్తరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రహదారి పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రహదారి నిర్మాణం పూర్తయితే అమీన్‌పూర్ నుండి వాణినగర్ మీదుగా ఆర్టీసీ కాలనీ, మాధవపూర్ హిల్స్ తదితర కాలనీలకు నేరుగా రహదారి సౌకర్యం ఏర్పాటు అవుతుందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు చంద్రశేఖర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలి

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 18,ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య అన్నారు. బుధవారం మండలంలోని వివిధ పాఠశాలలో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్టీటీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. రావాల్సిన డీఏ ఇవ్వకుండా, గత రెండు సంవత్సరాలుగా ఐదు బిల్లులను చెల్లించకుండా ప్రభుత్వం ఉపాధ్యాయులను ఇబ్బందికి గురిచేస్తుందన్నారు. మెడికల్ బిల్లులను నిలిపివేయడంతో ఉపాధ్యాయులు తీవ్ర ఆవేదన చెందుతున్నారన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శివప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు జబ్బర్, గోపాల్, సత్యానారాయణ, కిషన్, శ్రీకాంత్, సతీష్, నరేష్, జహిరోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం



మొక్కను నాటుతున్న డీఆర్‌డీవో శ్రీనివాసరావు

## ప్రతి మహిళ ఇంటికొక మొక్కను నాటాలి : డిఆర్‌డివో

**కొల్చారం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో బుధవారం నా మొక్క నా బాధ్యత అనే నినాదంతో మహిళా సంఘంలో ఉన్న ప్రతి మహిళ ఇంటికొక మొక్కను వారి వారి స్థలంలో, ఇంటి ఆవరణలో పెంచి మూడు సంవత్సరాల వరకు కాపాడి సామాజిక సేవలో భాగంగా సమాజానికి అంకితం చేయాలని డీఆర్‌డీవో శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ, ఐకేపీల ఆధ్వర్యంలో నిర్వహించాలని, ఈ విధంగా అన్ని మండలాల్లోని గ్రామాల్లో విజయవంతం చేయాలని అందరికీ చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీవో సరస్వతి, ఎంపీడీవో కృష్ణవేణి, ఏపీఎం సుశీల, సీసీలు వెంకటేశం, సబిత, వివో, ఓబీలు, వీవోఏఎస్, రాంపూర్ గ్రామ కార్యదర్శి విఠల్, గ్రామ పెద్దలు గోవర్ధన్‌రెడ్డి, నెల్లి రాజు పాల్గొన్నారు.

## స్వచ్ఛత అవసరం : ఎంపిడివో

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 18,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరికి స్వచ్ఛతపై అవగాహన కల్గి ఉండాలని ఎంపీడీవో దామోదర్ అన్నారు. బుధవారం మండల పరిధి మడూర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులచేత స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. ఆయన మాట్లాడుతూ స్వచ్ఛతపై తప్పకుండా విద్యార్థులు అవగాహన కల్గి ఉండాలన్నారు. అప్పుడే అందరు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే నష్టాలు, పర్యావరణ పరిరక్షణ, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పించారు. వ్యాస రచన, ఉపన్యాసాల కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవిందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

**చిన్నశంకరంపేట,సెప్టెంబర్ 18,ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో యువకుడు తీవ్రంగా గాయపడిన సంఘటన మండల పరిధి కొర్విపల్లి శివారులో మంగళవారం అర్ధరాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... చేగుంట మండలం భీంరావు గ్రామానికి చెందిన యువకులు మంగ వెంకట్, విజయ్‌కుమార్ మెదక్ పట్టణంలోని ఇండియన్ ఆయిల్ పెట్రోలు పంపులో పనిచేస్తున్నారు. మంగళవారం రాత్రి విధులు ముగించుకొని ద్విచక్రవాహనం పై ఇంటికి వెళ్తుండగా మండల పరిధి కొర్విపల్లి శివారులోకి రాగానే అడవి పంది ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో మంగవెంకట్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వాహదారులు గమనించి 108 అంబులెన్స్‌లో మెదక్‌లోని ప్రవేటు ఆసుపత్రికి తరలించగా మంగ వెంకటేష్ ముక్కు ఎముక విరిగిపోయిందని, పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలుపడంతో భాగ్యనగరంలోని యశోధ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. మంగ వెంకటేష్ పరిస్థితి విషమంగా ఉందని, ప్రభుత్వం, దాతలు ఆదుకోవాలని కుటుంబసభ్యులు కోరుతున్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** మండల పరిధి సూరారం గ్రామానికి చెందిన శ్యామల, వెంకటిలు అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. సీఎం సహాయ నిధి నుండి రూ.31500 చెక్కులు మంజూరు కాగా బుధవారం లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్‌గౌడ్, పవన్, సిద్దిరాంరెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌టియు ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 18,ప్రభాతవార్త:** ఎస్టీయూ మండల ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణను ఎన్నికైనట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య తెలిపారు. ఎన్నికైన సత్యనారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ప్రధానకార్యదర్శిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతానని ఆయన తెలిపారు.



సత్యనారాయణను సన్మానిస్తున్న దృశ్యం

# ఘనంగా గణనాథుల నిమజ్జనం

### మెదక్ జిల్లా కేంద్రంలో గణనాథుడి శోభాయాత్రలో మాజీ ఎమ్మెల్యే నృత్యం



గణనాథుడి శోభాయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలో గణేష్ విగ్రహాల నిమర్జన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మండపాల వద్ద మాజీ ఎమ్మెల్యే, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు ఎం.పద్మాదేవేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు లావణ్యారెడ్డి, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజులు పూజలందుకున్న గణనాథులు బుధవారం గంగమ్మ ఒడికి చేరుకున్నారు. గణనాథుడి శోభాయాత్ర మెదక్ పట్టణంలో ఘనంగా జరిగింది. ఇవాళ జరిగిన గణేష్ నిమర్జనంలో భాగంగా చిన్నారులు, యువతీ యువకులతో మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులతో కలిసి నృత్యాలతో హోరెత్తించారు. గణేష్ శోభాయాత్రలో మాజీ ఎమ్మెల్యే నృత్యం ఈ నేపథ్యంలో గణేష్ మండలి ఉత్సవ సమితి ప్రతినిధులతో కలిసి నృత్యం చేశారు. యువత సైతం మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్లు నృత్యం చేస్తూ జై గణేష్ మహారేజ్ కీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ ప్రజలు, రైతులు సుభిక్షంగా ఉండాలని, ఆ గణనాథుడిని కోరుకున్నట్లు తెలిపారు. గణేష్ నిమర్జనంలో మెదక్ పట్టణ ప్రజలు, యువత భక్తిశ్రద్ధలతో పూజలు చేసి డీజే సౌండ్‌తో నృత్యాలతో ఘనంగా గణేష్ శోభాయాత్ర నిర్వహించడం చలా సంతోషంగా ఉందాలని, సంతోషాల మధ్య నిమజ్జనం చేయాలని సూచించారు. అదేవిధంగా కొంటూరు చెరువు వద్ద గణపతుల నిమజ్జన సమయంలో ఎలాంటి ఇబ్బంది సంఘటనలు జరగకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఎం. లావణ్యరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, కిషోర్, ఆర్‌కె. శ్రీనివాస్, జయరాజ్, సుంకయ్య, మాజీ కౌన్సిలర్ చంద్రకళ, నాయకులు లింగారెడ్డి, ప్రభురెడ్డి, మోచి కిషన్, జుబేర్ అహ్మద్, శంకర్, గోపాల్, సాంగ శ్రీకాంత్, రవి, గట్టేష్, కిరణ్, భువన్, చందుపాషా, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

### బంజార యూత్ అసోసియేషన్ గణపయ్య లడ్డూను

## రూ.2లక్షల60వేలకు దక్కించుకున్న జగదీష్‌నాయక్

**దుండిగల్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి 27వ వార్డు గాగిల్లాపూర్ తాండాలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బంజారా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు గణపయ్య నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా నవరాత్రులు పూజలందుకున్న గణపయ్య లడ్డూ వేలం పాటలో స్థానికులు ఉత్సాహంగా పాల్గొనగా కౌన్సిలర్ శంకర్‌నాయక్ తనయుడు జగదీష్‌నాయక్ రూ.2లక్షల60వేలకు లడ్డూను దక్కించుకున్నారు. ఈమేరకు అసోసియేషన్ సభ్యులు ఆయన్ని ఘనంగా సత్కరించి లడ్డూను అందజేశారు. అనంతరం నిమజ్జన వేడుకల్లో స్థానికులు అందరూ సాంస్కృతి నృత్యాలు చేస్తూ గణపయ్యను సంబురంగా గంగమ్మ ఒడికి చేర్చారు. వేడుకల్లో యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నకిలీ ధృవపత్రాలతో పార్కు స్థలాలు విక్రయించినవారిపై కేసు నమోదు

**దుండిగల్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** నకిలీ ధృవపత్రాలను సృష్టించి పార్కు స్థలాలను విక్రయించిన పలువురిపై దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితుడు తెలిపిన కథనం ప్రకారం...అల్లూరి విజయరామరాజు అనే వ్యక్తి రియల్ వ్యాపారస్తుడు తన భాగస్వాములతో కలిసి దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేటలో 2005 నుండి 2008 వరకు కెవిఆర్ వెంచర్ పేరుతో లేఅవుట్ వేసి చాలవరకు ప్లాట్లను విక్రయించారు. అయితే వ్యాపార రీత్యా నష్టాలు చవిచూసిన ఆయన స్వగ్రామానికి వెళ్ళి అప్పులను తీర్చుకునే పనిలో ఉన్నారు. ఇటీవల హైదరాబాద్‌కు వచ్చిన ఆయనకు తన పేరుతో రిజిస్ట్రేషన్లు జరిగినట్లు తెలిసింది. 13970/2022 ఎస్ఆర్‌వో కుత్బుల్లాపూర్ అనే డాక్యుమెంట్‌ను పరిశీలించగా తన స్థానంలో ముత్తు అనే వ్యక్తిని చూపుతూ నకిలీ ఆధార్‌కార్డును సృష్టించి, తన సంతకాన్ని ఫోర్జరీ చేసి రిజిస్ట్రేషన్ చేసినట్లు నిర్దారించుకున్నారు. దీంతో దుండిగల్ పోలీసులను ఆశ్రయించిన ఆయన నరేష్, శివ మరికొందరూ కలిసి తన ప్రమేయం లేకుండా నకిలీ ఆధార్‌కార్డు, సంతకాన్ని ఫోర్జరీ చేసి శ్రీకాంత్‌సాహూ అనే వ్యక్తికి పార్కు స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేశారని, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

**పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలి: బిజెపి నేత ఆకుల సతీష్**

నకిలీ ధృవపత్రాలతో అక్రమంగా పార్కు స్థలాల విక్రయించిన విషయమై జిల్లా ఉన్నతాధికారులకు, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేశామని భాజపా నేత ఆకుల సతీష్ పేర్కొన్నారు. పార్కు స్థలాల అక్రమ రిజిస్ట్రేషన్లలో నరేష్ కీలక పాత్ర అన్నారు. ఆయన గతంలోనూ పలు నేరాలకు పాల్పడినట్లు తెలిపారు. ఫేక్‌డాక్యుమెంట్స్‌తో కెవిఆర్‌వ్యాలీలో అనేక పార్కులను నరేష్ అనుచరులతో కలిసి విక్రయించడంతో పాటు సదరు స్థలాలకు తప్పుడు మార్గంలో మున్సిపల్ అనుమతులు పొంది నిర్మాణాలు చేశారన్నారు. ఇటీవల గాజులరామారం ఎల్ఎన్‌బినగర్‌లో జరిగిన కాల్పుల ఘటనలో నరేష్ ప్రధాన నిందితుడని, అక్రమంగా ఆయుధం కలిగి ఉన్నాడన్నారు. నరేష్ అక్రమాలపై డిసిపికి ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపితే అనేక అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులను కోరారు.

## స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ

**దుండిగల్, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** దుండిగల్ పురపాలిక పరిధిలో స్వచ్ఛత హీ సేవా2024 కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపల్ సిబ్బంది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులతో మానవహారం నిర్మించి ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులతో కలిసి పలుకాలనీల్లో ర్యాలీ నిర్వహించి స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. అనంతరం మున్సిపల్ సమావేశ మందిరంలో కమీషనర్ సత్యనారాయణరావు వార్డు ఆఫీసర్స్, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అక్టోబర్ 2 వరకు జరిగే స్వచ్ఛత హీ సేవా2024 కార్యక్రమాల గురించి వారికి వివరించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలని అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో మేనేజర్ సునంద, టిపివో సంజున, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సాత్విక్, శానిటరీ ఇన్స్పెక్టర్స్ రామచందర్, అంజయ్య, వార్డు ఆఫీసర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్‌కార్డులతోపాటు ఇళ్లపట్టాల పంపిణీ కూన శ్రీశైలంగౌడ్ చలవే

**కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 18 ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వహయాంలోనే రేషన్‌కార్డులతోపాటు ఇళ్ల పట్టాలు వసతుల కల్పన కూన శ్రీశైలంగౌడ్ చలవే అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ టి.లక్ష్మారెడ్డి, మాజీ కార్పోరేటర్లు జి.సురేశ్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, కూన రఘులతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ బలంతోపాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావడంద్వారా సత్తాచాటుతామని తెలిపారు. సమావేశంలో టిసిసిసి ప్రధానకార్యదర్శి పున్నారెడ్డి, మాజీ కౌన్సిలరు పాలకృష్ణ,బొబ్బ రంగారావు, మోతే శ్రీనివాసరావు, బండి శ్రీనివాస్‌గౌడ్, రషీద్, రహ్మతుల్లా, బాలప్ప, డివిజన్ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, రషీద్‌భేగ్, కృష్ణయాదవ్, లాల్‌మహ్మద్, మధుసూధన్, చౌదరిగారి బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేదర కులస్తుల సంక్షేమానికి రూ.1000కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**చిక్కడపల్లి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** మేదర కులస్తుల సంక్షేమం కోసం వెంటనే రూ.1000కోట్లతో ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుచేసి సబ్సిడీ పైన వెదురును సరఫరా చేయాలని జంటనగరాల మహేంద్ర సంఘం అధ్యక్షుడు రేషం మల్లేష్ డిమాండ్ చేశారు. బుధవారం చిక్కడపల్లిలోని జంట నగరాల మహేంద్ర సంఘం కార్యాలయంలో సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన రేషం మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని బీడు భూములను వెదురు పెంచేందుకు ప్రతి కుటుంబానికి ఐదు ఎకరాలు కేటాయించాలని సిఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ఉచితంగా వెదురు మొక్కలను సరఫరా చేయాలని పేర్కొన్నారు. వెదురు సహకార సంఘాలను పునర్‌నిర్మించాలని కోరారు. మేదల కులస్తులకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి పాలకమండలి నియమించాలని, ఇందులో కులస్తులకకే అవకాశం కల్పించాలని కోరారు. రాబోయే అన్ని ఎన్నికల్లో మేదర కులస్తుల జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలని కోరారు. హైదరాబాద్‌లోని ఉప్పల్ బగాయత్‌లో మేదర ఆత్మగౌరవభవనానికి కేటాయించిన స్థలంలో భవనం నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. మేదర కులస్తులకు వెదురు అల్లికలపైన ఉచిత శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం ప్రధానకార్యదర్శి పిల్లి గురుమూర్తి, కోశాధికారి కైలాష్ కుమార్, ఉపాధ్యక్షుడు పిల్లి రాంకుమార్, ప్రచారకార్యదర్శి కె.నర్సింగరావు, వర్కింగ్‌ప్రెసిడెంట్ పాతకోటి సూర్యప్రకాశ్, సంయుక్తకార్యదర్శి పి.రామకృష్ణ, సభ్యులు జె.శ్యామ్‌కుమార్, కె.రమేశ్, ఎ.ప్రసాద్, పి.రాజగోపాల్, సత్యనారాయణ, పి.మహేందర్, జె.చందర్, వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

## ముగిసిన ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ కన్వెన్షన్-2024

**చిక్కడపల్లి, సెప్టెంబరు 18 ప్రభాతవార్త:** ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ కన్వెన్షన్–2024 ముగిసింది. ప్రముఖ పారిశ్రామికవేత్త, మహాసభ గ్లోబల్ చైర్మన్ టిజి.వెంకటేశ్, ప్రముఖ పారిశ్రామికవేత్త బండారు సుబ్బారావు, మహాసభ అధ్యక్షుడు టంగుటూరి రామకృష్ణ, మీడియాకమిటీ చైర్మన్ కొటికె విఠల్‌తో పాటు వివిధ ప్రాంతాల నుంచి పదకొండు వందల మంది ప్రతినిధులు అబుదాబిలో నిర్వహించిన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఎన్నో తీర్మానాలు చేయగా, ఎన్నో జ్ఞాపకాలను ఇక్కడి నుంచి తీసుకెళ్లాలని ధృఢసంకల్పంతో నిర్వహించిన కార్యక్రమాలు అందరిని అలరించాయి. మహాసభ గ్లోబల్ నాయకులు, జాతీయ నాయకులు, వివిధ రాష్ట్రాల నాయకులు, జిల్లా నాయకులు అందరు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్యవైశ్యులదరు ఒకేచోట కలుసుకునే అవకాశాన్ని ఉపయోగించుకునేందుకు నిర్వహించిన కార్యక్రమం గ్రాండ్‌సక్సెస్ అయింది.

## రోడ్డు ప్రమాదంలో గృహిణి మృతి

**నాచారం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** స్కూటీపై తన పిల్లలను స్కూల్లో వదిలిపెట్టి తిరిగి వెళ్లుతుండగా లారీ డీకొనడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం. బాగ్‌అంబర్‌పేట్ శ్రీనివాస్‌నగర్ కాలనీకి చెందిన విజయ్ బార్య నీత (38)తన ఇద్దరు పిల్లలు నాచారంలోని జాన్సన్ స్కూల్లో చదువుతున్నారు. బుధవారం వారి పిల్లలను స్కూల్లో డ్రాప్ చేసి తిరిగి వస్తుండగా వెనుకనుంచి వేగంగా వచ్చిన ఇండియన్ గ్యాస్ సిలిండీర్ల లారీ ఆమెను ఢీకొట్టింది. దీంతో ఆమె వెనుక చక్రాల పడి అక్కడికక్కడే మృతి చెందింది. ఘటనా స్థలానికి చేరుకున్నా పోలీసులు డ్రైవర్‌ను నరేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు మృతదేహాన్ని గాంధీకి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


కూలిపోయిన మురుగు కాలువ దృశ్యం (ఫైల్‌ఫోటో)

## జాతీయ రహదారి కాంట్రాక్టర్ లైసెన్స్ రద్దు చేయాలి

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు గడిపె మలేష్

**హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎల్కతుర్తి నుండి సిద్దిపేటవరకు జరుగుతున్న జాతీయ రహదారి నెంబర్ 765 డిజి పనుల్లో నాణ్యత పాటించడం లేదని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేష్ మండిపడ్డారు. ఇటీవల 'ప్రభాతవార్త' లో 'జాతీయ రహదారి పనుల్లో నాణ్యత లోపం' శీర్షికతో ప్రచురితమైన వార్తపట్ల ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఆయన హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామంలో జాతీయ రహదారి పక్కన నిర్మిస్తున్న మురుగు కాలువ నిర్మాణంలో నాణ్యత పాటించకపోవడం పట్ల లారీ ఎక్కడంతో కూలిన కాలువను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలువ నిర్మాణంలోనే కాదు, జాతీయ రహదారి నిర్మాణంలోనూ కాంట్రాక్టర్ నాణ్యత పాటించడం లేదని, ఈ విషయంపై అధికారులు స్పందించకపోవడం పట్ల ఆంతర్యమేంటో అర్థం కావడం లేదన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులతోపాటు కాంట్రాక్టర్ చేసిన పనులను పరిశీలించి లైసెన్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## సామాన్యుల నడ్డి విరుస్తున్న కేంద్రం

### బిఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జ్ రవీందర్‌గౌడ్



మాట్లాడుతున్న రవీందర్‌గౌడ్

**హుస్నాబాద్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిత్యావసర సరుకుల ధరలు పెంచుతూ సామాన్యుల నడ్డివిరుస్తోందని బిఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జీ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దేశంలో దాదాపు 80 కోట్ల వరకు రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితిలో ఉన్నారన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెంచడంతో పండగ పూట తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందని ఈ విషయంలో కేంద్రం పునరాలోచించుకుని పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సుధాకర్, వెంకటేష్, ఎనగందుల శంకర్, వేల్పుల రాజు, దొంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

### మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్

**హుస్నాబాద్ టౌన్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. బుధవారం స్వచ్చత హి సేవా 2024 కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, మున్సిపల్ మల్లిఖార్జున్‌గౌడ్ సర్ సివి రామన్, మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలల విద్యార్థులకు డిఆర్‌సిసి, కంపోస్ట్ షెడ్‌ల వద్ద చెత్తను వేరు చేసే విధానం, ఎరువు తయారు విధానం గురించి వివరించారు. తల్లితండ్రులకు పర్యావరణ రక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు కొంకటి నళినిరవి, బోజు రమాదేవిరవీందర్, బొజ్జ హరీష్, ప్రిన్సిపాల్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, వన మహోత్సవ్ సూపర్‌వైజర్ జాలిగం శంకర్, పర్యావరణ అధికారి రవికుమార్ పాల్గొన్నారు.

## స్వామి వారికి వెండి ఆభరణాలు అందజేత


స్వామి వారికి వెండి ఆభరణాలు అందజేస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామికి వరంగల్‌కు చెందిన భక్తుడు కొండి శ్రీధర్ లతా దంపతులు బుధవారం రూ.85 వేల విలువ చేసే వెండి అభరణాలు అందజేశారు. దేవాలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఆలయ పర్యవేక్షకులు శ్రీరాములు చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

**బెజ్జంకి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం గల్ఫ్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసినందుకు బుధవారం మండల కేంద్రంలోని బెజ్జంకిలో అంబేద్కర్ చౌరస్తా వద్ద గల్ఫ్ కార్మికుల ఐక్య వేదిక రాష్ట్ర అధికార ప్రతినిధి గాజుల సంపత్, జిల్లా అధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షులు లింగాల బాబుల ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమ కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయడానికి కృషి చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గల్ఫ్ సేవా సమితి జిల్లా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


సిఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

# రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం

**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** దేశంలో రాహుల్‌గాంధీకి రోజు రోజుకూ పెరుగుతున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక బిజెపి, శివసేన పార్టీ నాయకులు, కేంద్ర మంత్రులు, ఎమ్మెల్యేలు విషం చిమ్మేలా అనుచిత వ్యాఖ్యాలు చేస్తున్నారని టిపిసిసి సభ్యుడు దరిపల్లి చంద్రం, పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని ముస్తాబాద్ చౌరస్తాలో బుధవారం ఎం.డి.ఇమమ్(అత్తు) ఆధ్వర్యంలో రాహుల్ గాంధీపై చేసిన అనుచిత వ్యాఖ్యాలను నిరసిస్తూ కేంద్ర మంత్రి రవణీత్ బిట్టు, బిజెపి నాయకులు తర్వీందర్‌సింగ్, శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్‌ల ప్లెక్సీలను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్‌గాంధీని విమర్శించే కనీస నైతిక హక్కు వారికి లేదన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన వారిపై అవమానించేలా మాట్లాడడం సరికాదన్నారు. రాహుల్‌గాంధీపై మరో సారి అనుచిత వ్యాఖ్యాలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీకి రక్షణ లేకుండా చేస్తున్నారని వారు మండిపడ్డారు. రవణీత్ బిట్టు, తర్వీందర్‌సింగ్, శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ వెంటనే బేషరత్తుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ముద్దం లక్ష్మీ, పూజల గోపికృష్ణ, అలకుంట మహేందర్, బుచ్చిరెడ్డి, మధు, కలీం, మంద పాండు, రాషాద్, అజ్మత్, గయాజొద్దీన్, అంజిరెడ్డి, జనార్దెడ్డి, ప్రవీణ్, బాబా, మంద వనజ, కవిత, శారదా, మధు, రేష్మ, భవాని, సుమలత, చాంద్‌పాషా, నవాజ్, చోటా స్మత్ తదితరులు పాల్గొన్నారు.


బిజెపి నేతల దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**చేర్యాలలో...**

రాహుల్‌గాంధీపై బిజెపి నాయకుడు తన్వీవిందర్ సింగ్ చేసిన అనుచిత వాఖ్యలను నిరసిస్తూ చేర్యాల పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద బిజెపి, శివసేన ఎమ్మెల్యే సంజయ్‌గైక్వాడ్‌ల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా జనగామా డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ రాహుల్‌గాంధీని విమర్శించే కనీస నైతిక హక్కు బిజెపి, శివసేన నాయకులకు లేదన్నారు. మరోసారి ఇలాంటి అనుచిత వ్యాఖ్యాలు చేస్తే సహించేది లేదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## రైతు రుణమాఫీలో ప్రభుత్వం విఫలం

**మిరుదొడ్డి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కారు రైతులకు రుణమాఫీ చేయడంలో ఘోరంగా విఫలమైందని బిఆర్‌ఎస్ నాయకులు తోట కమలాకర్‌రెడ్డి, మండల అధ్యక్షులు తోట అంజిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద రుణమాఫీ కానీ బాధిత రైతులతో కలిసి బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి రైతుకు రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలన్నారు. ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్త శుద్ది ఉంటే వెంటనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తునే ఉంటామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గుండం రాజు మహేందర్‌రెడ్డి, వల్లాల సత్యనారాయణ, సూకూరి లింగం, తుమ్మల బాలరాజు, జోగ్గరి బాలనర్సయ్య, వడ్లూరి నరసింహ్మారెడ్డి, హైమద్, దుర్గారెడ్డి, జక్కుల రాజయ్య, కాస కిష్టయ్య, సత్తు రాజరారెడ్డి పాల్గొన్నారు.

## రెడ్డి కార్పొరేషన్ చైర్మన్‌ను నియమించాలి

### రెడ్డి జెఎసి రాష్ట్ర చైర్మన్ అప్పంగారి రామిరెడ్డి


మాట్లాడుతున్న రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రతినిధులు

**రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** రెడ్డి కార్పొరేషన్‌కు ప్రభుత్వం రూపాయలు ఐదువేల కోట్లు కేటాయించాలని రెడ్డి జేఏసీ రాష్ట్ర చైర్మెన్ అప్పంగారి రాంరెడ్డి, రాష్ట్ర నాయకులు రవీందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. వారు బుధవారం రామాయంపేటకు వచ్చిన సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం రెడ్డిల సంక్షేమ విషయమై ఎంత మాత్రం పట్టించుకోలేదని ఆరోపించారు. తమ పోరాట ఫలితంగానే కాంగ్రెస్ ప్రభుత్వం రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేసిందని, కానీ ఇంకా కార్పోరేషన్ చైర్మెన్‌ను నియమించలేదని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెడ్డి కుల సంఘం సమస్యల పరిష్కారం విషయమై సానుకూల ధోరణితో ఉందని వారు పేర్కొన్నారు. ఈడబ్ల్యూఎస్ విదేశీ విద్యానిధికింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు నిదులు మంజూరు చేయాలని రాంరెడ్డి, రవీందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. అక్టోబర్ 6న హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో రెడ్డి ప్రజాప్రతినిదుల సన్మాన మహోత్సవం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు హాజరవుతారని వారు తెలిపారు. సంఘం సభ్యులు పెద్దసంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్న ప్రధాని మోడి

**గజ్వేల్, సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త):** దేశం కోసం ప్రాణాలర్పించిన దివంగత ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ కుటుంబం నుండి వచ్చిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ హత్యకు బిజెపి కుట్ర పన్నుతోందని, ఇందుకు ఆ పార్టీ నేత తన్వీందర్‌సింగ్ చేసిన వ్యాఖ్యలు నిదర్శనమని గజ్వేల్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. పిసిసి పిలుపుమేరకు బుధవారం గజ్వేల్‌లో బిజెపి నేత తన్వీందర్ సింగ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంతో ఎలాంటి సంబంధంలేని బిజెపి కేవలం అధికార కాంక్షతో ప్రజలను కులాలు, మతాలు, ప్రాంతాలవారీగా విడగొడుతూ విచ్ఛిన్నకర శక్తిగా మారిందని విమర్శించారు. రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ విమర్శించే ప్రతిపక్ష పార్టీల నేతలపై ఈడి, సిబిఐ వంటి సంస్థలతో దాడులు చేయిస్తూ అనగదొక్కే ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపించారు. రాష్ట్రంలో బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలు కుమ్మక్కై చీకటి ఒప్పందాలతో ముందుకెళ్తూ కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని ఎవరు ఏమి చేయలేరని, వారి కలలు కల్లలుగా నిలిచిపోక తప్పదని వివరించారు. ఈ కార్యక్రమంలో తంజిముల్ మజీద్ కమిటీ అధ్యక్షుడు మతీన్, మాజీ కౌన్సిలర్ సుభాష్‌చంద్రబోస్, నక్క రేగొండగౌడ్, డిసిసిబి మాజీ డైరెక్టర్ కుంట్ల లక్ష్మారెడ్డి, ఏఎంసి డైరెక్టర్ మహంకాళి శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, అక్కారం యాదగిరి, రామాగౌడ్, జహీర్, గుంటుకు శ్రీను, ఇక్బాల్, కొండల్‌రెడ్డి, సత్యం, శివులు, డప్పు గణేష్, బాలు, బాలాగౌడ్, సబ్బని నరేష్, గాజుల శ్రీను, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


గజ్వేల్‌లో తన్వీందర్‌సింగ్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## ఘనంగా వినాయకుల నిమజ్జనం

**గజ్వేల్ టౌన్, సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌తో పాటు గజ్వేల్ మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక నిమజ్జనం అత్యంత వైభవంగా భక్తిశ్రద్దలతో నిర్వహించడం జరిగింది. గజ్వేల్ పట్టణంతో పాటు అన్ని గ్రామాల్లో సోమవారం పెద్దమొత్తంలో వినాయకులను నిమజ్జనం చేయగా మంగళవారం సైతం నిమజ్జనం చేయడం జరిగింది. నవరాత్రులు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు అందంగా అలంకరించిన వాహనాలపై వినాయకుల శోభాయాత్ర నిర్వహించి చెరువుల్లో నిమజ్జనం చేయడం జరిగింది. గజ్వేల్‌లోని ఢిల్లీవాలా హోటల్ వీధిలో యంగ్‌స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథున్ని మంగళవారం రాత్రి నిమజ్జనం చేయడం జరిగింది. ఇక్కడ గణపతి లడ్డూను కాంగ్రెస్ నాయకుడు గాడిపల్లి అనూఫ్ రూ.50వేలకు కైవసం చేసుకోగా, బిజెపి నాయకుడు కాశమైన సందీప్ కలశంను రూ.15,500లకు కైవసం చేసుకున్నారు.

**అహ్మదీపూర్‌లో...**

గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో ఆదర్శ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతికి 11 రోజుల పాటు పూజలు ఘనంగా నిర్వహించగా మంగళవారం రాత్రి నిమజ్జనం చేయడం జరిగింది. కొత్తపల్లి బిక్షపతి 15,100 వేలం పాడి గణపతి లడ్డూను కైవసం చేసుకోగా కొత్తపల్లి యాదగిరిగౌడ్ 9,200లకు కలశంను కైవసం చేసుకున్నారు. అనంతరం వినాయక మండపానికి వివిధ రకాలుగా సహకరించిన మాజీ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యుడు అహ్మద్, ఆకుల ప్రభాకర్, కొత్తపల్లి వెంకట్‌గౌడ్‌లను శాలువాలతో సత్కరించారు.

## మత్తు పదార్థాలకు బానిస కావద్దు : ఎస్ఐ

**ములుగు, సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త):** యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని ములుగు ఎస్ఐ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండలకేంద్రంలోని వివేకానంద ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ విజయ్‌కుమార్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో ఉందని, ఈ ప్రమాదం భారిన పడకుండా యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. కేవలం క్షణికానందం కోసం మత్తు పదార్థాలు సేవించడం ద్వారా మీరు అనుకున్న లక్ష్యాన్ని సాధించడం ఓ కలగానే మిగిలిపోతుందన్నారు. ప్రతి ఒక్కరు మీ తల్లిదండ్రుల గురించి ఒక్కసారి ఆలోచించాలని, మత్తు పదార్థాల వల్ల ఆర్థికంగా నష్టపోవడంతో పాటు ఎన్నో ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతాయని యువత గ్రహించాలన్నారు. మత్తు పదార్థాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని, ఎవరైనా గంజాయి వంటి మత్తు పదార్థాలు తీసుకున్నట్లయితే 100 లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ 8712667100 నెంబర్‌కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అనంతరం గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ములుగు పోలీసు సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బై.. బై గణేష

**కొల్చారం, సెప్టెంబర్ 18 ప్రభాతవార్త:** డీజే సౌండ్స్, డప్పు చప్పళ్లు, యువతీ యువకుల కేరింతలు..నృత్యాలు..సంప్రదాయ దుస్తులతో కొల్చారం మండల పరిధిలోని నాయిని జలాల్‌పూర్ గ్రామంలో శ్రీచైతన్య గణేష్ మండలి ఆధ్వర్యంలో గణనాథుని నిమర్జనోత్సవ శోభాయాత్ర వైభవంగా సాగింది. తెల్లవారు జామున నుంచి గ్రామంలోని వీధుల గుండా వెళ్లి గ్రామ చెరువులోని గంగమ్మ ఒడికి గణేషుడిని సాగనంపి నిమర్జనం చేశారు. శోభయాత్రలో మహిళలు, చిన్నారులు పెద్దఎత్తున పాల్గొన్నారు. శ్రీ చైతన్య గణేష్ మండలి ఆధ్వర్యంలో చిన్నారులకు మ్యూజికల్ చైర్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. 11 రోజుల పాటు విశేష పూజలు అందుకున్న లడ్డును వేలంపాటలో కాంగ్రెస్ నాయకులు నాయిని చిన్న రాయన్న 26 వేలకు వేలంపాటలో అందుకున్నారు. ఈ కార్యక్రమంలో చైతన్య గణేష్ మండలి సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## పూటకో మాటతో పబ్బం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### -బిఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, సెప్టెంబర్ 18 (ప్రభాతవార్త):**

అబద్దపు, అసత్యపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పూటకో మాటతో పబ్బం గడుపుతుందని బిఆర్‌ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి మండిపడ్డారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఢిల్లీబాసులకు గులాములై పోరాటాలతో, ఉద్యమాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ అస్తిత్వాన్ని, చరిత్రను చెరిపేసే విధంగా రేవంత్‌రెడ్డి సర్కార్ విధానాలు ఉన్నాయన్నారు. దానికి నిదర్శనం సెక్రెటేరియట్ ముందు తెలంగాణ తల్లి స్థానంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పెట్టడమే అన్నారు. అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీని తుంగలో తొక్కి తూతూ మంత్రంగా రైతులకు రుణమాఫీ చేసి చేతులు దులుపుకుందన్నారు. రేవంత్‌రెడ్డి విధానాలవల్ల రాష్ట్రంలో పెట్టుబడులు వెళ్ళిపోతున్నాయని, రాష్ట్రం దివాలా అంచుల్లో ఉందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## శ్రీసిద్దివినాయక లడ్డూ వేలం పాట

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త:** పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామం గణేష్‌గడ్డ స్వయంభుగా వెలసిన శ్రీసిద్ది వినాయక ఆలయంలో గణేష్ నవరాత్రులను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా చివరి రోజైన మంగళవారం వినాయకుడి మూడు లడ్డూలను వేలం వేశారు. వేలం పాటలో మూడు లడ్డూలకుగాను రూ.3లక్షల 35వేలకు భక్తులు దిక్కించుకున్నారు. మొదటి లడ్డూ గడ్డమీది నవిన్ 1లక్ష 75 వేలు, రెండవ లడ్డు రాయచూరు శ్రీవాణి వేణుగోపాల్ ఓడిఎఫ్ వెంకటేశం రూ.1లక్ష 10వేలు మూడవ లడ్డూ గడ్డమిది కుమార్ 50వేలకు వేలం పాటలో దక్కించుకున్న ముగ్గురు భక్తులకు ఆలయ సిబ్బంది స్వామి వారి దర్శనం చేయించి వారిని సన్మానించి లడ్డులను అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి సుధీర్‌రెడ్డి, ఆలయ ఇంచార్జి ఈవో శశిధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్‌కు ఎమ్మెల్యే నివాళులు

జహీరాబాద్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త: పట్టణంలోని హౌజింగ్ బోర్డు కాలనీకి చెందిన ఆయుర్వేదిక్ డాక్టర్ బిచ్చయ్య సతీమణి మాజీ కౌన్సిలర్ కృష్ణవేణికి ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు బుధవారం నివాళులు అర్పించారు. కృష్ణవేణి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బండి మోహన్, వార్డు అధ్యక్షులు వెంకట్, =నర్సింహారెడ్డి, జుబేర్ పాల్గొన్నారు.

### దత్తాత్రేయుడిని దర్శించుకున్న ఉజ్వల్‌రెడ్డి

**జహీరాబాద్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త:** పట్టణ శివారులోని రంజోల్ పట్టణంలోని శ్రీదత్తాత్రేయస్వామి ఆలయాన్ని బుధవారం కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఉజ్వల్‌రెడ్డికి ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందచేశారు. కాగా ఉజ్వల్‌రెడ్డి ఆలయ కమిటీ బాధ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

## ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : ఎస్ఐ

**అక్కన్నపేట, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** విద్యార్థులు సామాజిక మ్యాధ్యమాలకు దూరంగా ఉండడంతో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ విజయ్‌భాస్కర్ అన్నారు. బుధవారరం మండలంలోని అంతకపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఎస్ఐ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, మహిళలకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, సైబర్ సెక్యూరిటీ, డ్రైవింగ్, గుడ్ టచ్, బ్యాడ్‌టచ్, గంజాయి, సీసీ కెమెరాల వినియోగం, ఈవ్ టీజింగ్, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, మహిళలు, బాలికల అభద్రతా భావానికి లోనవవద్దని, ఎలాంటి సమస్య వచ్చినా ఎదిరించి నిలుచోవాలన్నారు. తనతో కాదు అనుకున్నపుడు 100, 8712667100లాంటి ఎమర్జెన్సీ నంబర్‌కు సంప్రదించవచ్చన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే వారికి స్పందించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రంగనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిస కావద్దు : ఎస్ఐ

**హుస్నాబాద్, సెప్టెంబరు 18, ప్రభాతవార్త :** విద్యార్థులు మత్తు పదార్థాలతో పాటు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ తోట మహేష్ అన్నారు. బుధవారం హుస్నాబాద్‌లోని సర్ సివి రామన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు మత్తుపదార్థాలు వాడడంవల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, సామాజిక మాధ్యమాల ప్రభావం, సైబర్ సెక్యూరిటీ, డ్రైవింగ్, మహిళా రక్షణ, సెల్ఫ్ డిఫెన్స్, విద్యార్థి చట్టాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, గంజాయి, సీసీ కెమెరాల వినియోగం, ఈవ్‌టీజింగ్, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాదకద్రవ్యాలకు, సామాజిక మాధ్యమాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నాలన్నారు. ముఖ్యంగా మహిళలు, బాలికల అభద్రతా భావానికి లోనవవద్దని, ఎలాంటి సమస్య వచ్చినా ఎదిరించి నిలుచోవాలన్నారు. వారికి ఎవరి వల్ల ఇబ్బందులు కలిగిన సందర్భంలో వారు ఏవిదంగా వ్యవహరించాలో తెలిపారు. తనతో కాదు అనుకున్నప్పుడు 100, 8712667100 లాంటి ఎమర్జెన్సీ నంబర్‌కు సంప్రదించవచ్చన్నారు. అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే వారికి స్పందించవద్దన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాయిత నారాయణరెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ

**కోహెడ, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** కోహెడ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఎస్ఐ అభిలాష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు మత్తు పదార్థాల బారిన పడి బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. విద్యార్థులు చదువుపై ఏకాగ్రత పెట్టి ఉన్నత స్థానాలలో స్థిరపడాలన్నారు. డ్రగ్స్, గంజాయి, మద్యం, ధూమపానం, మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపల్ కోతి యాదగిరి, ఆద్యాపకులు రాజేశ్వర్‌రెడ్డి, వెంకటరెడ్డి, రజిత, నీరజచ శ్రీనివాస్, శ్రీనివాస్, ఆశోక్, సీతారామయ్య, నరేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజమౌళి, లైబ్రేరియన్ సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు బానిసకావద్దు : ఎస్ఐ

**కొమురవెల్లి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** యువత మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని కొమురవెల్లి ఎస్ఐ రాజు అన్నారు. మండల పరిధిలోని మర్రిముచ్చల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం యాంటీ డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్ ప్రమాదంలో ఉందని..ప్రమాద బాకిన పడకుండా యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. తాత్కాలిక ఆనందం కోసం నిండుజీవితాన్ని కోల్పోవద్దన్నారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు సేవించిన రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవన్నారు. మత్తు పదార్థాలు అమ్మిన సేవించిన వెంటనే డయల్ 100 లేదా పోలీసు కంట్రోల్ రూం 8712667100కు సమాచారం అందించాలన్నారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థుల చేత ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

**బెజ్జంకి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడా పోటీలను విజయవంతం చేయాలని మండల విద్యాశాఖ అధికారి పావని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అధికారులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ, గురుకుల, ప్రైవేటు పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయ సంఘాలు గురువారం మండలంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించే ఎస్జీఎఫ్ క్రీడాపోటీల ప్రారంభోత్సవానికి హాజరై విజయవంతం చేయాలన్నారు.

## బిజెపి నాయకుల దిష్టిబొమ్మ దహనం


అంబేద్కర్ చౌరస్తాలో దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

**బెజ్జంకి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** పార్లమెంటు ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై ఢిల్లీకి చెందిన బిజెపి నాయకులు మాజీ ఎమ్మెల్యే తన్వీదర్‌సింగ్ చేసిన బహిరంగ వ్యాఖ్యలకు ప్రధాని మోడీ, హోంశాఖ మంత్రి అమిత్‌షాలు స్పందించకపోవడాన్ని నిరసిస్తూ బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి నాయకుల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పెద్దలు మాజీ ఎమ్మెల్యేతో వెంటనే క్షమాపణ చెప్పించాలని లేదంటే తీవ్రపరిణామాలు ఎదుర్కొవల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ చిలివేరు శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్ బండిపెల్లి రాజు, మచ్చ కుమార్, రొడ్డ మల్లేశం, గుడెల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రసమయిపై చర్యలు తీసుకోవాలి

**బెజ్జంకి, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రేగులపల్లి గ్రామంలో గల సర్వే నంబరు 400,401,402లో గల ప్రభుత్వ భూమిని అక్రమించిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌పై చర్యలు తీసుకోవాలని సామాజిక ఉద్యమకారుడు కనకం కుమారస్వామి బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. గతంలో రేగులపల్లిలో ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని ప్రశ్నిస్తే రసమయి బాలకిషన్ తన అనుచరులతో తప్పుడు కేసులు పెట్టించారని తెలిపారు. అధికార బలంతో అప్పుడు ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు. నేను చేసినవి తప్పుడు ఆరోపణలే అయితే ఇప్పుడు హుటాహుటిన కబ్జా చేసిన భూమిలో నిర్మించిన ప్రహరి గోడను ఆయనే ఎందుకు తొలిగించారని ప్రశ్నించారు. తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మానసకంగా, శారీరకంగా తనను హింసించిన రసమయిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

CLASSIFIEDS

VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, ANUGULA MOUNIKA R/o. H.No.3-57/3, Gunj Road, Shankarpally Municipality & Mandal, Ranga Reddy Dist, T.S. Hyderabad, have Changed Name as ANUGULA MOUNIKA REDDY W/o ANUGULA PAVAN REDDY.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

